www.CBSEtips.in

MARKING SCHEME FOR TELUGU TELANGANA (089)
SAMPLE QUESTION PAPER DESIGN 2022-23
MARKING SCHEME & KEY PAPER
నమూనా ప్రశ్నపత్రము 089 తెలుగు తెలంగాణ

10వ తరగతి ద్వితీయ భాష తెలుగు కాలము 3 గం.

మూల్యాంకన కరదీపిక

General Instructions:

1. The question paper divided in to two (2) parts. Part A&B.
2. The question paper contains 4 sections -A,B,C,and D
3. Every answer to be write in answer sheet only.
4. .Part A is MCQ pattern, and answer to be write along with selected option

## PART –A

## సెక్షన్ - ఎ

I. ఈ క్రింద ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానికి జవాబులు రాయండి. **5X1 = 05**

(అ) ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానములలో సరియైన దానిని గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

1) (అ) డేవిడ్ హేర్ -1 మార్కు
2) (అ) సాంఘిక దురాచారాలు -1మార్కు
3) (ఇ) కుల వ్యవస్థ -1 మార్కు
4) (ఇ) బి మరియు సి -1 మార్కు
5) (ఆ)1829, విలియం బెంటిక్ -1 మార్కు

(ఆ) రెండవ గద్యాంశము ప్రశ్నలకు జవాబులు

1) (ఇ) ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకోవాలి – 1 మార్కు
2) (అ) వారి వివరాలను, విశేషాలను తెలుసుకోవటానికి - 1 మార్కు
3) (ఇ) ఉద్యోగాల ఎంపికలో అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి - 1 మార్కు
4) (ఈ) పైవన్నీ - 1 మార్కు
5) (ఆ) ప్రముఖుల ఇంటర్వ్యూలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి, దారిని చూపిస్తాయి- 1 మార్కు

## SECTION – B

2. ఈ క్రింది వ్యాకరణంలో(4) నాలుగు సంధి కార్యాలకు జవాబులు రాయండి. **4X1 = 04**

1) (ఇ) పుంప్వాదేశ సంధి – 1 మార్కు
2) (అ) శత్రువు వలె వచ్చి చేరేది - 1 మార్కు
3) (అ) రెండు పదాల కలయిక - 1 మార్కు
4) (ఆ) ముత్యము + చిప్ప - 1 మార్కు
5) (ఈ)విశేషణ విశేష్య సంబంధం గలది - 1 మార్కు

3. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా (4) నాలుగింటికి సమాసాలు గుర్తించి రాయండి **4X1 = 04**

1) (ఆ) ద్వంద్వ – 1 మార్కు
2) (అ) దశ అనే సంఖ్య గల అవతారాలు – 1 మార్కు
3) (ఇ) చక్రపాణి – 1 మార్కు
4) (ఆ) అన్య పదార్థ ప్రాధాన్యము – 1 మార్కు
5) (అ) సంఖ్యావిశేషణం గలది – 1 మార్కు

4. ఈ క్రింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, క్రింది ప్రశ్నలలో ఏవైనా (4)నాలుగింటికి జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ దీక్షంబూని సర్వం సహా

1) (ఇ) 1 నుండి 14 – 1 మార్కు
2) (ఈ) మత్తేభం – 1 మార్కు
3) (ఈ) మసజసతతగ – 1 మార్కు
4) (ఇ) 20 – 1 మార్కు
5) (ఆ) పద్యపాదంలో రెండవ అక్షరం – 1 మార్కు

5. ఈ క్రింది వాటిలో (4) నాలుగింటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించండి **4X1 = 04**

1) (ఆ) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలిక – 1 మార్కు
2) (ఈ) ఆ యేనుగు నడుస్తున్నకొండ వలె ఉన్నది – 1 మార్కు
3) (ఇ) యథాసంఖ్యాలంకారం – 1 మార్కు
4) (అ) ప్రసిద్ధ వస్తువు – 1 మార్కు
5) (ఇ) యథాసంఖ్యాలంకారం – 1 మార్కు

6. ఈ కింది రెండింటికి పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

1) ఆ) యుద్ధము, కదనము – 2మా
2) అ) పల్లెలు, గ్రామాలు, జనపదాలు – 2మా

7. ఈ కింది వానిలో రెండింటికి జాతీయాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

1) ఈ) పలికి లేదని బొంకుట -2మా
2) ఈ) అ మరియు ఆ -2మా
3) ఇ) తిరుగులేనిది -2మా

8. ఈ కింది వానిలో రెండు సామెతలను గురించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

1) అ) సంబంధం లేని విషయాల్లో తలదూర్చి; బాధలు, కష్టాలు అనుభవించినప్పుడు - 2మా
2) ఆ) కష్టాలపైనా కష్టాలు రావడం - 2మా
3) ఆ) ఎద్దు పుండు కాకికి ముద్దు - 2మా

9. ఈ కింది వానిలో రెండు ప్రక్రియలను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X1 = 02**

1) అ) వచన కవిత
2) ఇ) ప్రాచీన పద్యం

10. కింద ఇవ్వబడిన పరిచిత గద్యాంశము మరియు పరిచిత పద్యాంశంల నుండి ఒకదానిని స్వీకరించి, దాని కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

(అ) ఈ క్రింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **5X1 = 05**

1) ఇ) అ మరియు ఆ – 1 మార్కు
2) ఈ) పైవన్నీ – 1 మార్కు
3) ఇ) సంస్కరణలు ప్రవేశపెట్టడం – 1 మార్కు
4) అ) స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువ తెలిసినది – 1 మార్కు
5) ఆ) బుద్ధిబలం కలిగి, పోరాడే తత్వంగలవారు – 1 మార్కు

(ఆ) ఈ క్రింది పద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. **5X1 = 05**

1) ఇ) పుస్తకము – 1 మార్కు
2) అ) విలువైన ధనము – 1 మార్కు
3) ఈ) శత్రువులను సంహరిస్తాడు – 1 మార్కు
4) అ) సుఖాన్ని – 1 మార్కు
5) ఆ) పొత్తంబు+ఐ - 1 మార్కు

<u>పార్టు - బి</u>

**SECTION – C**

11. ఈ క్రింది ప్రశ్నలలో <u>మూడింటికి</u> సంగ్రహంగా జవాబులు రాయండి. **3 X 2 = 06**

పద్యభాగ ప్రశ్నలు (నాలుగు ఇవ్వబడ్డాయి. మూడు వ్రాయాలి.)

1) నగరజీవికి తీరిక దక్కదు. కోరిక చిక్కదు అనే కవితా పంక్తులలోని వాస్తవం...
- నగరాలలో ఉద్యోగాలు చేసేవారు పెందలాడే బయలుదేరి దూరంగా ఉండే తమ కార్యాలయాలకు ఉరుకులు పరుగులు పెడుతూ చేరుకుంటారు. ట్రాఫిక్ జామ్ వల్ల బయలు దేరవలసిన వేళ తొందరే, ఇంటికి తిరిగి వచ్చే వేళ ఆలస్యం.
- అలాగే నగరాలలో పని చేసే కూలీలకు కూడా పని దొరికే ప్రాంతానికి వెళ్ళడానికి, రావడానికి చాలా సమయం పడుతుంది. అందుచేత నగరవాసులకు తీరిక చిక్కదు.
- ఎంత కష్టపడినా నగరంలో అన్ని వస్తువుల ఖరీదులు ఎక్కువే కనుక చాలీచాలని జీతాలతో కోరికలు తీరడం కష్టం.

2) "మిత్రుడు మంచి పుస్తకం వలె మంచి దారి చూపుతాడు" ఎలాగంటే -
- మంచి పుస్తకాలు మనిషికి మంచి దారిని చూపిస్తాయి. సుభాషితాలు, నీతి శతకాలు మనిషి చెయ్యవలసిన పనులను, చేయకూడని పనులను బోధిస్తాయి.
- రామాయణం, భారతం, భాగవతం వంటి ఇతిహాసాలు మనుషులకు మార్గదర్శకంగా ఉండి ఉత్తమ పురుషునిగా తీర్చిదిద్దుతాయి.
- అలాగే మంచి మిత్రుడు మంచి పుస్తకము వలె మిక్కిలి నేర్పుతో హితాన్ని బోధిస్తాడు. మనకు ఆపదలు వచ్చినపుడు, ఎటూ పాలుపోనపుడూ మంచి మిత్రుడు మనకు కర్తవ్యాన్ని, అకర్తవ్యాన్ని బోధిస్తాడు. చక్కని సలహాలను సూచిస్తాడు. అందుకే మంచి మిత్రుడు పుస్తకము వలె మంచి దారి చూపుతాడని చెప్పవచ్చు.

3) హాలికునకు కావలసిన వసతి సౌకర్యాలు ఏ విధంగా ఉంటె అతను సంతృప్తి చెందుతాడంటే
- హాలికుడంటే రైతు. రైతు మంచి పంటలు పండించాలంటే అతనికి మంచి పొలం, దానిలో చల్లడానికి మేలురకమైన విత్తనాలు, నీటి వసతి ఇలా అన్నీ ఒకేచోట లభిస్తే హాలికుడు తృప్తి చెందుతాడు.
- దీనికి తోడు మంచి ఎరువులు, మురుగు నీరు దిగే సదుపాయం పొలంలో పని చేసేందుకు చౌకగా కూలీలు దొరికితే రైతు తృప్తి చెందుతాడు .
- పండిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్ సదుపాయం కూడా ఉంటే, అతడు మరింత బాగా తృప్తి చెందుతాడు.

www.CBSEtips.in

4) పూజకు సత్యం, దయ, ఏకాగ్రత అనే పుష్పాలు అవసరమైనట్లే చదువు విషయంలో అవసరమైనవి.

- పూజకు సత్యం, దయ, ఏకాగ్రత వలె చదువుకు మంచి గురువు, పుస్తకాలు, శ్రద్ధ, మంచి పట్టుదల, ఏకాగ్రత అవసరం.
- చదువు బాగా రావాలంటే శ్రద్ధగా పాఠాలు చెప్పే విద్యావేత్త ఐన గురువు దొరకాలి .ఆ గురువు మనసు విప్పి శిష్యుడికి రహస్యాలు చెప్పేవాడై ఉండాలి. శిష్యుడు కూడా చదువు పట్ల శ్రద్ధ పట్టుదల కలిగి క్రమశిక్షణతో చదువుకోవాలి.
- చదవడంతో పాటు పాఠాలను కంఠస్థం చేయాలి .విషయాలను పునశ్చరణ చేయాలి .విద్యార్థికి ఏకాగ్రత ఉండాలి .నిరంతర గ్రంథ పఠనం అవసరం. అప్పుడే చదువులో రాణిస్తాడు.

12. ఈక్రింది ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి. **2X2 = 04**

1) కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని సామల సదాశివ గారు గురు స్థానీయులుగా భావించడానికి కారణం:

   i. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారు మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి సంస్థానానికి చెందిన మహా పండితులు. ఈయన సంస్కృతాంధ్ర భాషల్లో కావ్య వ్యాకరణ శాస్త్రాల్లో ఉద్దండ పండితులు.
   ii. డాక్టర్ సామల సదాశివ గారు లక్ష్మణ శాస్త్రి గారి దగ్గర శిష్యరికం చేయలేదు. కానీ ఒకప్పుడు శాస్త్రి గారి సన్నిధానంలో కూర్చుండి, తరచుగా జాబులు రాస్తూ, వారి దగ్గర అనేక సాహిత్య విషయాలు తెలుసుకున్నారు. అందువల్ల సదాశివ గారు, లక్ష్మణ శాస్త్రి గారిని గురు స్థానీయులు గా భావించారు.

2) పత్రికల్లోని సంపాదకీయాలకు, సాధారణ వార్తలకు మధ్యనున్న భేదాలు:

   i. పత్రికల్లో సంపాదకీయాలకు సృజనాత్మక శైలి వాడాలి. వార్తా రచన లో కల్పనలకు, అతిశయోక్తులకు చోటివ్వరాదు.
   ii. సంపాదకీయాలు చదివితే పత్రిక యొక్క అభిప్రాయము, ప్రాముఖ్యం మనకు అర్థమవుతుంది. పాఠకులను ఆలోచింపజేసేటట్లు ఉండడంవల్ల సమాజ చైతన్యానికి తోడ్పడతాయి. వార్తా రచనలు ప్రజల పట్ల, ప్రభుత్వ యంత్రాంగం పట్ల బాధ్యత కలిగి ఉంటాయి.
   iii. సంపాదకీయాలలో రచన సరళంగా, సూటిగా, నిష్కర్షగా, సాధికారంగా, సులభ గ్రాహ్యంగాఉండాలి. వార్తా రచనలో భాష సరళంగా ఉండాలి. సంపాదకీయాల వలెనే వార్తా రచన లో కూడా ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, వివరణ, ముగింపు అవసరం. వార్తా రచన చిన్నచిన్న వాక్యాలలో ఉండాలి. చిన్న పదాలలో చెప్పదగిన భావాన్ని చిన్న మాటలలోనే సూచించాలి.

3) నాటి తెలంగాణ లో కూడా తెలుగు భాష ఉచ్చస్థితిలో ఉందని చెప్పడానికి ఆధారాలు:

   - నాటితెలంగాణమును గోల్కొండ రాజధానిగా పాలించిన నవాబులలో ఇబ్రహీం కులీ కుతుబ్ షా మంచి విద్యా ప్రియుడు. ఇతడు కొంతకాలం విజయనగరంలో ప్రజాదరణలో పెరిగి ఆంధ్ర భాషపై అభిమానం కలిగి తెలుగు కవులను సన్మానించాడు.
   - అద్దంకి గంగాధర కవి "తపతి సంవరణోపాఖ్యానం" అనే తెలుగు కావ్యాన్ని రాసి, ఇబ్రహీం కులీ కుతుబ్ షా కు అంకితమిచ్చాడు. ఇబ్రహీం పాదుషా మరింగంటి సింగరాచార్య మహాకవికి ఏనుగులు, తెల్ల గొడుగు, గుర్రాలు, బంగారం, వస్త్రాలు, పల్లకీలు కానుకగా ఇచ్చాడు.
   - ఇబ్రహీం పాదుషా సేనాని అమీర్ ఖాన్, పొన్నిగంటి తెలగనాచార్యుడుచే అచ్చతెలుగు కావ్యం, యయాతి చరిత్ర రాయించి అంకితం తీసుకున్నాడు.

www.CBSEtips.in

13. ఈ క్రింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1) గోల్కొండ పట్టణము అందచందాలు, వైభవము, విశిష్టత:

i. దక్షిణభారతంలో గోల్కొండ పట్టణం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ దుర్గము అంటే 3 కోటలు. ఆ దుర్గానికి ఏడు మైళ్ళ కైవారము, 87 బురుజులున్నాయి. ఆజంఖాన్ అనే ఇంజనీరు ఈ గోల్కొండ పట్టణం రూపశిల్పి. ఈ పట్టణమును పెక్కు విభాగాలుగా విభజించి, వాటిని మొహల్లాలు అనేవారు.

ii. ఈ పట్టణంలో జనసమ్మర్ధం ఎక్కువ. రాజభవనాలు పడమటి దిక్కున ఉండేవి. ఈ పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దడానికి కులీకుతుబ్షా, పాదుషాలు మంచి శ్రద్ధ తీసుకున్నారు.

iii. ఇబ్రహీం కుతుబ్ షా పట్టణాన్ని అలంకార భూయిష్టంగా తీర్చిదిద్దాడు. పట్టణంలో' నగీనా బాగ్ 'అనే అందమైన ఉద్యానవనం, షాహి మహల్, దిల్ కుషా అనే రాజభవనాలు, యుద్ధ భటులకు రెండు బారకాసులు ఉండేవి. అందమైన మిద్దె తోటలు ఉండేవి. ఉద్యానవనానికి నీటి సరఫరా ఏర్పాటు ఉండేవి. 80 అడుగుల చుట్టుకొలత గల దొడ్డ బాల్సోవ వృక్షం, దానిలో పెద్ద తొర్ర ఉండేది.

iv. ఆ పట్టణంలో 40 వేల ఇళ్లు, రెండు లక్షల ప్రజలు ఉండేవారు. పట్టణ ప్రజలకు కటోర హౌస్ ద్వారా మంచినీరు సరఫరా చేసే ఏర్పాటు ఉండేది. బజార్లో అన్ని వస్తువులు దొరికేవి. పట్నంలోని సరుకులు బంజారా దర్వాజా గుండా వచ్చేవి. ఉమ్రావులు దర్జాగా డాబుసరిగా నగరంలో ఊరేగేవారు. ప్రజలందరూ వినోదాలతో భోగలాలసులై ఉండేవారు.

2) పత్రికల్లోనే సంపాదకీయాలకు, సాధారణ వార్తలకు మధ్యనున్న భేదాలు:

i. పత్రికల్లో సంపాదకీయాలకు సృజనాత్మక శైలి వాడాలి. వార్తారచనలో కల్పనలకు, అతిశయోక్తులకు చోటివ్వరాదు.

ii. సంపాదకీయాలు చదివితే పత్రిక యొక్క అభిప్రాయము, ప్రాముఖ్యం మనకు అర్థమవుతుంది. పాఠకులను ఆలోచింపజేసేటట్లు ఉండడంవల్ల సమాజ చైతన్యానికి తోడ్పడతాయి. వార్తారచనలు ప్రజల పట్ల, ప్రభుత్వ యంత్రాంగం పట్ల బాధ్యత కలిగి ఉంటాయి.

iii. సంపాదకీయాలలో రచన సరళంగా, సూటిగా, నిష్కర్షగా, సాధికారంగా, సులభ గ్రాహ్యంగాఉండాలి. వార్తా రచనలో భాష సరళంగా ఉండాలిసంపాదకీయాల . వలెనే వార్తారచనలో కూడా ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, వివరణ, ముగింపు అవసరం. వార్తారచన చిన్నచిన్న వాక్యాలలో ఉండాలిచిన్న పదాలలో . .చెప్పదగిన భావాన్ని చిన్న మాటలలోనే సూచించాలి

14. ఈ క్రింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1) కోపం వల్ల కలిగే దుష్పరిణామాలు:

- కోపం వల్ల మంచి, చెడులను గ్రహించే విచక్షణ జ్ఞానం నశిస్తుంది. రాక్షస ప్రవృత్తి పెరుగుతుంది. పగ, ప్రతీకారాలు పెరుగుతాయి.
- కోపంతో మనిషి మృగం లాగా ప్రవర్తిస్తాడు. తన, పర భేదాలను మరచి ఇతరులకు హాని తలపెడతాడు.
- కోపం శత్రువు వంటిదని భర్తృహరి చెప్పాడు. తన కోపమే తన శత్రువని సుమతీశతక కర్త తెలిపాడు. కోపం వల్లే వ్యాసుడు కన్న తల్లి వంటి కాశీనగరాన్ని శపించబోయాడని శ్రీనాథుడు "భిక్ష" పాఠంలో తెలిపాడు.
- కోపంతో దుర్వాసుడు, విశ్వామిత్రుడు వంటి మహర్షులు ఎన్నో కష్టాలు పడ్డారు. పాపకార్యాలు చేసేవారందరు కోపం వల్లనే ప్రేరేపించబడ్డారు. కోపం వల్లనే మోహం పెరుగుతుందని గీతకారుడు చెప్పాడు.

2) నేటి సమాజానికి దాతృత్వం గల వ్యక్తుల ఆవశ్యకత:

- నేటి సమాజంలో ధనవంతులు, పేదవారు ఉన్నారు. ధనవంతులలో, పరిశ్రమాధిపతులలో కొందరు మహా సంపన్నులు ఉన్నారు. వారి వద్ద ధనం మూలుగుతుంది. కొందరు తమ ధనాన్ని విదేశీ బ్యాంకుల్లో దాచుకొంటున్నారు . తమ సంతానానికి ఇస్తున్నారు.
- నేటి సమాజంలో ఎందరో పేదవారికి కనీస అవసరాలైన తిండి, బట్ట, గూడు కూడా కరువయ్యాయి. త్రాగు నీటి సదుపాయం కూడా లేదు. కనుక ధనవంతులు తమ వంతు సాయంగా పేదవారికి ఇళ్లు కట్టించడం, మంచి నీటి సదుపాయం కల్పించడం, మరుగు దొడ్లు కట్టించడంవంటి పనులు చెయ్యాలి.
- పేదవారికి విద్యాలయాలు, వైద్యశాలలు కట్టించి ఇవ్వాలి. చిరువ్యాపారులకు చేతనైనంత ధన సహాయం చేసి ఆదుకోవాలి.
- దేశంలో వ్యాపారసంస్థలు పెట్టుబడులను పెంచి, ఉద్యోగావకాశాలను పెంచితే ప్రజలతో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది.

15. క్రింది పద్యాలలో ఒకదానికి అన్వయక్రమంలో ప్రతిపదార్థాలు రాయండి. **1X6 = 06**

(అ) నిరయంబైననిబంధమైన, ...................... జిహ్వ, వినుమా! ధీవర్య! వేయేటికిన్?

| | | |
|---|---|---|
| ధీవర్య | = | బుద్ధిమంతులలో శ్రేష్ఠుడా ! (ఓ శుక్రాచార్యా!) |
| నిరయంబైనన్ (నిరయంబు + ఐనన్) | = | నరకం దాపురించిన |
| నిబంధమైనన్ (నిబంధము + ఐనన్) | = | బంధనం ప్రాప్తించినా |
| ధరణీనిర్మూలనంబైన (ధరణీనిర్మూలనంబు + ఐనన్) | = | భూమండలం పూర్తిగా నశించినా |
| దుర్మరణంబైనన్ (దుర్మరణంబు + ఐనన్) | = | చెడ్డ చావు సంభవించినా |
| కులాంతమైనన్ (కుల+అంతము + ఐనన్) | = | నా వంశము అంతరించినా |
| నిజమున్ రానిమ్ము | = | నిజముగానే సంభవిస్తే సంభవించనీ |
| కానిమ్ము పో | = | ఏది జరిగితే అది జరగనివ్వు |
| అభ్యాగతుండు | = | ఆ వచ్చిన అతిథి |
| హరుడైనన్ (హరుడు + ఐనన్) | = | ఈశ్వరుడైనా |
| హరియైనన్ (హరి + ఐనన్) | = | విష్ణుమూర్తియైనా |
| నీరజభవుండు | = | పద్మసంభవుడైన బ్రహ్మ |
| ఐనన్ | = | అయినా |
| ఔన్ | = | కావచ్చును |
| విను | = | నా మాట వినండి |

| | | |
|---|---|---|
| వేయి | = | వేయి మాటలు |
| ఏటికిన్ | = | ఎందుకు ? |
| నాదు జిహ్వ | = | నా నాలుక |
| తిరుగన్ నేరదు | = | మారు మాట పలుకదు |

**లేదా / OR**

(ఆ) ఆ కంఠంబుగ నిప్డు ...................... శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్.

| | | |
|---|---|---|
| ఇప్డు | = | ఇప్పుడు |
| ఆకంఠంబుగన్ | = | కంఠముదాకా |
| మాధుకరభిక్షాన్నంబు(భిక్ష + అన్నంబు ) | = | మాధుకర రూపమైన భిక్షాన్నమును |
| భక్షింపగాన్ | = | తినడానికి |
| లేకున్నన్(లేక + ఉన్నన్) | = | లేకపోయేసరికి |
| కడున్ | = | మిక్కిలి |
| అంగలు+ఆర్చెదవు | = | అంగలు వేస్తున్నావు (గంతులు వేస్తున్నావు) |
| మేలే (మేలు + ఏ ) | = | నీవు చేసే పని మంచిదేనా ? |
| లెస్స | = | బాగున్నదా ? |
| శాంతుడవే (శాంతుడవు + ఏ) | = | నీవు శాంత గుణం కలవాడవేనా ? |
| కటకటా | = | అయ్యో |
| నీవారముష్టింపచుల్ | = | ఏ పూటకు ఆ పూట పిడికెడు నివ్వరి వడ్లు దంచుకొని వండి తినేవారును |
| శాకాహారులు(శాక + ఆహారులు) | = | కాయకూరలు మాత్రమే తినేవారునూ |
| కంద భోజులు | = | దుంపలు మాత్రమే తినేవారునూ |
| శిల | = | కోత కోసిన వరిమళ్ళలో రాలిపడిన కంకులను ఏరుకొని వాటితో బ్రతికే వారునూ |
| ఉంఛప్రకరముల్ | = | రచ్చ రోళ్ల వద్ద, వడ్లు దంచేటప్పుడు, చుట్టూ జారిపడిన బియ్యపు గింజలు ఏరుకొని వాటితో జీవనం సాగించేవాళ్లు |
| తాపసుల్ | = | తపస్సు చేసి జీవించేవారు |
| నీకంటెన్ | = | నీకన్నా |
| మతిహీనులే (మతిహీనులు + ఏ ) | = | బుద్ధి తక్కువ వారా ? |

www.CBSEtips.in

16. ఈక్రింది ఉపవాచక ప్రశ్నలలో రెండింటికి విపులంగా జవాబు రాయండి **2X4=08**

1) వాల్మీకి మహర్షి రామాయణం రచనకు శ్రీకారం చుట్టడానికి దారితీసిన పరిస్థితులు:

- ఒకరోజు నారదమహర్షి వాల్మీకి మహర్షి ఆశ్రమానికి వెళ్ళాడు. "మంచి గుణాలు కలవాడు, మాటతప్పని వాడు, ధర్మం తెలిసినవాడు మొదలైన లక్షణాలు గలవాడు" ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి నారద మహర్షిని ప్రశ్నించాడు. "సాధారణంగా ఇన్ని విశేష గుణాలు కలవాడు ఉండడు. కానీ శ్రీరాముడు ఒక్కడు మాత్రం అలాంటివాడు " అని చెప్పి నారదుడు వాల్మీకికి రామకథను చెప్పాడు.
- వాల్మీకి రామకథను గురించి ఆలోచిస్తూ, శిష్యులతో తమసానదీ స్నానానికి వెళ్ళాడు. అక్కడ ఒక వేటగాడు బాణంతో ఒక మగ క్రౌంచ పక్షిని కొట్టి చంపాడు. వాల్మీకి హృదయంలో కరుణరసం పొంగింది. "మానిషాద" అనే శ్లోకం ఆయన నోట వెలువడింది.
- వాల్మీకి ఆశ్రమానికి తిరిగి వచ్చాడు.
- సృష్టికర్త అయిన బ్రహ్మ, వాల్మీకిని చూడడానికి ఆశ్రమానికి వచ్చాడు. వాల్మీకి బ్రహ్మకు ఉపచారాలు చేశాడు. వాల్మీకి హృదయంలో "మానిషాద "శ్లోకం మళ్లీమళ్లీ ప్రతిధ్వనించింది. బ్రహ్మ చిరునవ్వు నవ్వి, వాల్మీకి తో "నీవు పలికినది శ్లోకమే. ఈ ఛందస్సులోనే నీవు రామాయణ రచన ప్రారంభించు. ఈ భూమిపై పర్వతాలు, నదులు ఉన్నంతకాలం ప్రజలు రామాయణగాథను కీర్తిస్తూనే ఉంటారు "అని దీవించాడు.

ఈ విధంగా బ్రహ్మ ఆజ్ఞ ప్రకారం, వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు.

2) రాముడు వానర సైన్యంతో లంకను చేరిన వృత్తాంతం....

- విభీషణుడు ధర్మం విడిచిన రావణుని విడిచిపెట్టి, తన నలుగురు అనుచరులతో రామలక్ష్మణులు ఉన్నచోటుకు చేరాడు. విభీషణుడు రాముని శరణు కోరగా రాముడు అంగీకరించాడు. రాముడు రావణుని చంపి, విభీషణుని రాజుగా చేస్తానని ప్రమాణం చేశాడు. ఆ పనిలో రామునికి తాను సహాయం చేస్తానని విభీషణుడు అన్నాడు. రాముని ఆదేశం మేరకు లక్ష్మణుడు విభీషణుని లంకకు పట్టాభిషిక్తుడిని చేసాడు. సముద్రుడిని ప్రార్థిస్తే సముద్రాన్ని దాటగలవని విభీషణుడు రామునికి సలహా చెప్పాడు.
- శ్రీరాముడు సముద్రుడిని ఉపాసించాడు. మూడు రోజులైనా సముద్రుడు ప్రసన్నుడు కాలేదు. రాముడు బ్రహ్మాస్త్రాన్ని స్మరించాడు. సముద్రుడు పరుగు పెట్టాడు. లంకకు వెళ్లడానికి దారి ఇస్తానని సముద్రుడు చెప్పాడు. రాముడు తానుఎక్కుపెట్టిన అస్త్రం వ్యర్థం కాకుండా, పాపాత్ములు ఉండే, "ద్రుమకుల్యం " పై ప్రయోగించాడు. నలుడు సేతువు నిర్మాణానికి తగినవాడని సముద్రుడు చెప్పాడు. సేతువును భరిస్తానని సముద్రుడు మాట ఇచ్చాడు.

- రాముడు సేతువు నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. వానరులు వృక్షాలు తెచ్చి సముద్రంలో పడవేశారు. వంద యోజనాల పొడవు, 10 యోజనాల వెడల్పు గల సేతువు పదిరోజుల్లో కట్టబడింది. రామలక్ష్మణులు సుగ్రీవులు ముందు నడుస్తున్నారు. సైన్యం వారివెంట నడిచింది. వానరులు కొందరు సముద్రంలో దూకి ఈదుకుంటూ వచ్చారు.

ఈ విధంగా రాముడు సుగ్రీవుడు మొదలైన వానర నాయకులతో లంకా నగరానికి చేరాడు.

www.CBSEtips.in

3) రావణాసురుడు మారీచుని సహాయముతో సీతాదేవిని అపహరించిన విధం:

- సీతారాములు పంచవటిలో సుఖంగా జీవిస్తున్నారు. రావణాసురుడి చెల్లెలు శూర్పణఖ అక్కడికి వచ్చి, రాముని అందానికి మోహపడి, తనను భార్యగా స్వీకరించమని కోరింది. లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు చెవులు కోశాడు. శూర్పణఖ దండకారణ్యంలో ఉన్న ఖరుని కి ఈ విషయం చెప్పింది. ఖరుడు పంపిన యోధులను, ఖర దూషణాదులను మొత్తం పద్నాలుగువేల మంది రాక్షసులను చంపాడు.
- అకంపనుడు అనే గూఢచారి దండకారణ్యంలో రాక్షససంహారం జరిగిందని రావణునకు వార్త చేర్చాడు. రావణుడు రాముణ్ణి చంపుతానన్నాడు. రాముణ్ణి చంపడం దేవాసురులకు కూడా అసాధ్యం అని అకంపనుడు చెప్పాడు. సీతను అపహరించమని సూచించాడు. రావణుడు మారీచుని సహాయం అడిగాడు. మారీచుడు రాముణ్ణి కవ్వించవద్దని రావణునికి సలహా చెప్పాడు. శూర్పణఖ తన అన్న రావణునికి సీతను అపహరించమని చెప్పింది.
- రావణుడు తిరిగి మారీచుని దగ్గరకు వెళ్లి సీతాపహరణకు బంగారు లేడిగా మారి తనకు సహాయం చేయమని అడిగాడు. మారీచుడు హితం చెప్పినా, రావణుడు వినలేదు. తనకు సహాయపడకపోతే మారీచుని చంపుతాను అన్నాడు రావణుడు.
- మారీచుడు చేసేదిలేక బంగారులేడిగా మారి రాముని ఆశ్రమ ప్రాంతంలో తిరిగాడు. సీత బంగారు లేడిని చూసి ముచ్చటపడి దాన్ని పట్టి తెమ్మని రాముడిని కోరింది. అది మాయలేడి అని లక్ష్మణుడు చెప్పాడు. రాముడు సీత కోరికను కాదనలేక లక్ష్మణుని సీతకు కాపలాగా ఉంచి లేడీ కోసం వెళ్ళాడు. మాయలేడి రామునికి దొరకలేదు. రాముడు దానిపై బాణం వేసాడు. మాయలేడి చస్తూ" హా సీతా! హా లక్ష్మణా! "అని అరిచింది.
- ఆ ధ్వనివిని, సీత రాముడు ఆపదలో చిక్కుకున్నాడని లక్ష్మణుడిని రాముడికి సహాయంగా వెళ్ళమని చెప్పింది. లక్ష్మణుడు నిరాకరిస్తే సీత అతన్ని నిందించింది. చివరకు లక్ష్మణుడు సీతను విడిచి వెళ్ళాడు. అదే అదునుగా రావణుడు సన్యాసి వేషంలో సీతమ్మ ఆశ్రమానికి వచ్చి, తాను రావణుడిని అని చెప్పి సీతను బలవంతంగా లంకా నగరానికి తీసుకుపోయాడు.

4) రామాయణంలో నాకు నచ్చిన పాత్ర ఆంజనేయుడు. ఆంజనేయుడు పుట్టుకతోనే మహాబలశాలి. ఇతడు స్వామిభక్తి పరాయణుడు. సుగ్రీవునికి నమ్మినబంటు. ఎంతో నేర్పుగా మాట్లాడి, రామ సుగ్రీవులకు స్నేహాన్ని కుదిర్చాడు. శ్రీరామునికి పరమ భక్తుడయ్యాడు. సీతాన్వేషణలో ప్రముఖ పాత్ర వహించాడు. సముద్రాన్ని దాటి వెళ్లి, సీతను కలుసుకుని రాముడిచ్చిన ఉంగరాన్ని ఇచ్చి ఆమెకు ధైర్యం చెప్పాడు. సీత ఇచ్చిన చూడామణిని రామునికి తెచ్చి ఇచ్చాడు. లంకాదహనం చేసి రావణునికి హితాన్ని బోధించాడు. సీతకనబడలేదని ప్రాణత్యాగానికి కూడా సిద్ధమయ్యాడు.

ఆంజనేయుడు సముద్రానికి వారధి కట్టడంలో రావణసంహారంలో రామునికి తోడ్పడ్డాడు. సంజీవపర్వతాన్ని తెచ్చి లక్ష్మణుని బ్రతికించాడు. సీతారాములకు హనుమంతుడు మహాభక్తుడు.

అందుకే రామాయణంలో నాకు నచ్చిన పాత్ర హనుమంతుడు.

**SECTION – D**

17. <u>రచన ప్రక్రియలు</u>

1) ఈ క్రింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని, అడిగినట్లుగా ఒక లేఖ రాయండి.
(లేఖారచన) **1 X 4 = 4**

తేదీ, స్థలము రాసినందుకు - ½ మార్కు;
సంబోధన, విషయము రాసినందుకు-½ మార్కు;
అంశానికి తగిన భావ ప్రకటన - **2** మార్కులు;
రాసిన వారి చిరునామా రాసినందుకు - ½ మార్కు;
కవరుపై చిరునామా రాసినందుకు - ½ మార్కు;
మొత్తం - **4** మార్కులు

శ్రీయుత కమిషనర్, తేదిః
జిహెచ్ఎంసి, స్థలం
హైదరాబాదు...వారికి,

విషయము: వానా కాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తక్షణ చర్యలు తీసుకోమని కోరుతూ..

అయ్యా!
వానా కాలంలో వర్షాల వల్ల నాలాలు, మ్యాన్ హోల్ లు నిండి మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజలు బాధ్యతా రాహిత్యంతో మురుగు కాల్వలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, క్యారీబ్యాగులు పడవేస్తున్నారు. అవి మురుగు కాల్వలలో అడ్డు పడడం వల్ల నాలాలు, మ్యాన్ హోల్ లు పూడుకొనిపోయి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రజలు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు.
ఈ ప్రమాదాలు జరుగకుండా నిరోధించడానికి రోడ్లపై మ్యాన్ హోల్ లు మూసి ఉంచడం, మురుగు కాల్వలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, క్యారీబ్యాగులు అడ్డు పడకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, రోడ్లపై వాననీరు నిలవకుండా జాగ్రత్తపడడం వంటి తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలి.

ఈ విషయంలో శ్రద్ధ వహించి వెంటనే తగిన చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించవలసినదిగా కోరుతున్నాను.

నమస్కారాలతో....

ఇట్లు,
మీ విధేయుడు,
విశ్వతేజ.
సైనిక్ పురి,
హైద్రాబాదు.

శ్రీయుత కమిషనర్,
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయము,
లోయర్ ట్యాంక్ బండ్, బషీర్ బాగ్,
హైదరాబాదు.

3) ఈ క్రింది రచనా ప్రక్రియలలో <u>ఒకదానికి</u> 80 నుండి 100 పదాలలో జవాబు రాయండి.
**1X4 = 04**

<u>అ) దినచర్య</u>

తేదీ రాసినందుకు - ½ మార్కు;
సమయం రాసినందుకు - ½ మార్కు;

www.CBSEtips.in

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామ చిహ్నాలు, వాక్యాల కూర్పు, అంశానికి తగిన భావప్రకటన - **3** మార్కులు;
మొత్తం - **4** మార్కులు

తేదీః
రాత్రిః 8 గంటల 30 నిమిషాలు..
కరోనా వైరస్ ప్రభావంతో ఈ సంవత్సరం మార్చినెల నుండి అందరం ఇంటికే పరిమితమైపోయాం. 'కరోనా వ్యాధి పీడిత అనుమానితులను విడిగా ఉంచడం' అనే నిబంధన ప్రకారం బడికి, సమాజానికి, ఇంట్లో వ్యక్తులకు దూరంగా ఇంట్లోనే ఒక గదిలో నిర్బంధంలో ఉండిపోవడం, బయటకు ఎక్కడికీ వెళ్లకుండా, ఎవరినీ కలవకుండా ఇంట్లోనే ఇలా నెలలతరబడి ఉండాలంటే చాలా దిగులుగా ఉన్నది. బళ్ళు ఎప్పుడు తెరుస్తారా అని ఎదురు చూస్తూ ఉన్నాము. ఎవరి ఇంటికైనా వెళ్ళడానికి కూడా అవకాశం లేదు. ఎక్కడ అనారోగ్యం పట్టుకుంటుందో అని భయపడుతూ బతకాల్సి వస్తోంది. ఇంట్లో అమ్మకి పనులలో సహాయం చేయడానికి కూడా అవకాశం లేదు. ఖాళీ సమయంలో ఏం చేయాలో తోచక ఇబ్బంది పడుతున్నాను.
కొత్తగా పెయింటింగ్ నేర్చుకోవడం మొదలు పెట్టాలి అనుకుంటున్నాను. ఆన్లైన్లో నేర్పించడానికి ఒక గురువు గారు ఒప్పుకున్నారు. మొదట్లో సరిగ్గా రాకపోయినా తర్వాత్తర్వాత చక్కగా వేయగలుగుతాననే నమ్మకంతో ఉన్నాను. నా నిర్ణయం విని అమ్మా నాన్నలు నన్ను ఎంతో మెచ్చుకున్నారు.

-పూర్ణతేజ.

ఆ) <u>వార్తారచన</u>
ఊరు పేరు, తేదీ రాసినందుకు - ½ మార్కు;
శీర్షిక రాసినందుకు - ½ మార్కు;
విషయానికి, వ్యక్తీకరణకు - **3** మార్కులు;
మొత్తం - **4** మార్కులు ,
**సూచన** : ఇచ్చిన ఆధారాలను అన్నింటినీ ఖచ్చితంగా ఉపయోగించాలి.

<u>క్రీడలతో ఆరోగ్యం</u>

బాసర, తేదీః బాసర లోని ప్రభుత్వ పాఠశాలలో వార్షిక క్రీడాదినోత్సవం చాలా వైభవంగా జరిగింది. ఈ స్పోర్ట్స్ డేకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే విచ్చేశారు. ఆయన మాట్లాడపతూ విద్యార్థులు పట్టుదల, అంకితభావం కలిగి చదువుకోవాలని సందేశమిచ్చారు. దేశ ప్రగతి, అభివృద్ధి విద్యార్థుల చేతిలోనే ఉందనీ, విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉండి దేశ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని చెప్పారు. వివిధ క్రీడలలో ఉత్తమ స్థానాలు సాధించిన విద్యార్థులకు పతకాలు బహూకరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడంతో కార్యక్రమం ముగిసింది.

((((()))))